## కాంగ్రెస్ నేత కుటుంబానికి రూ. 2.50లక్షల ఆర్థిక సహాయం చేసిన అకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్, జూలై 30 (కొత్తస్వరం) :**

వాసవి నగర్‌కి చెందిన మాజీ కాంగ్రెస్ నాయకుడు దాసరి దశరథ ఇటీవల మరణించారు. దీంతో ఇచ్చిన మాట ప్రకారం వారి కుటుంబానికి అండగా ఉంటానని ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి పుపల శ్రీరాములు 2 లక్షలు పిల్లల పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసి ధైర్యం చేశారు అలాగే దశరథ మిత్రులు 50 వేలు వాళ్ల సతీమణి అయిన దాసరి మమత కు అందజేశారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ జిల ప్రధాన కార్యదర్శి కిషోర్,కాంగ్రెస్ నాయకులు టిల్లు, చందు, గౌతమ్, గిరి,కిష్ట, వెంకట్,శ్రీను, ఉష, రాహుల్, అర్జున్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ నూతన కమిటీ ఎన్నిక



**మేడ్చల్ జిల్లా జవహర్ నగర్, జూలై 30 కొత్త స్వరం ప్రతినిధి :-**

మేడ్చల్ మల్కాజిగిరి నియోజకవర్గం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అంబేద్కర్ నగర్ బాబు జగ్జీవన్ రామ్ కమిటీ ఆధ్వర్యంలో నూతన ఎస్సీ మాదిగ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ అధ్యక్షుడిగా మేడ స్వామిని నియమించారు ప్రధాన కార్యదర్శిగా కాసగల్ల కరుణాకర్,కోశాధికారి ముక్క అన్వేష్ ,బైరపాక మహేందర్, ఉపాధ్యక్షులు దాసరి నిరంజన్, ఉపాధ్యక్షులు కసగాల్ల శీను,ఉపాధ్యక్షులు మేడ అశోక్, ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ శివ,ఉపాధ్యక్షులు గా నియామికులయ్యారు. అధ్యక్షులు మేడ స్వామి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ కమిటీనీ బలపరచడంలో తాను ఎల్లవేళలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చాడు.